క్లుప్తంగా

బేతనీ సండే స్కూల్ కార్యవర్గం ఎన్నిక



బేతనీ సండే స్కూల్ కార్యవర్గాన్ని అభినందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: బేతని లూథరన్ చర్చి సండే స్కూల్ కొత్త కార్యవర్గాన్ని చర్చి పెద్దలు నియమించారు. సండే స్కూల్ సూపరింటెండెంట్‌గా బి.శ్యామల లాజరస్‌ను ఎన్నుకున్నారు. సండే స్కూల్ టీచర్స్‌గా పి.రవికుమారి, పి.శ్వేత, టి.వజ్రమ్మలను ఆదివారం బేతనీ చర్చి వద్ద సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టా దేవరాజ్, గంటా సుందర్‌కుమార్, పి.సుదర్శన్ కుమార్, బి.సునీల్, కె.చోటా ప్రకాష్, పి.రతన్, పి.డి విల్సన్, డి.వర్గీస్ డేనియల్, పి.జె. కెనడీ తదితరులు పాల్గొన్నారు.

గోవు మూగ రోదన



మృతి చెందిన ఆవు వద్ద రోదిస్తున్న తల్లి గోవు

కాళ్ల: ఒక గోవు మూగ వేదన అందరినీ కలచి వేస్తోంది. మృతి చెందిన గోవును ఎవరు పట్టించుకోకపోవడంతో అ గోవు వద్ద తల్లి గోవు మూగగా రోదిస్తున్న తీరు అందరి మనసుల్ని కలిచి వేస్తోంది. రాష్ట్ర రహదారిని ఆనుకుని సీసలి గ్రామ పరిధిలో ఒక గోవు మృతి చెందింది. అయితే ఆ గోవును తీసుకెళ్లేందుకు యజమాని గానీ, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోలేదు. ఎలా మృతి చెందిందో? తెలియదు గానీ ఎవరు పట్టించుకోకపోవడంతో మృతి చెందిన గోవు వద్ద తల్లి గోవు ముగగా రోదిస్తూ రెండు రోజులుగా అక్కడే ఉంది. ఈ సంఘటన చూసిన ప్రయాణికులు, పాదచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత రైతు గానీ, అధికారులు గానీ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

భక్తులను ఆశీర్వదించిన నాగసాధువు



ఉండిలో శివాలయం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు శేషాద్రి శ్రీనివాస్‌ను దీవిస్తున్న నాగసాధువు

ఉండి: గ్రామంలోని శివభక్తులకు ఆదివారం నాగసాధువు ఆశిస్సులు దక్కాయి.కాశీ నుంచి ఉండి మీదుగా ద్రాక్షారామం ప్రయాణిస్తున్న నాగసాధువు, మరికొందరు సాధువులు కొందరు భక్తులకు ఆశీస్సులు అందజేశారు. స్థానిక చెన్నమల్లేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యుడు శేషాద్రి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గుండాబత్తుల సుబ్బారావు ఇంటికి చేరుకున్న నాగసాధువు ఆయనతో పాటు గ్రామానికి చెందిన పలువురు శివభక్తులకు ఆశీస్సులు అందజేశారు. భక్తులు పెద్ద ఎత్తున సాధువును చూసేందుకు తరలిరావడంతో ఆ ప్రాంతంలో శివనామ స్మరణ మారుమోగింది.

ఆకట్టుకున్న చర్మచిత్ర కళా ప్రదర్శన

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని కొబ్బరితోట శ్రీదేవి మహంకాళమ్మ తల్లి 43వ వార్షిక జాతర మహోత్సవాలు సందర్భంగా ఆలయం వద్ద ఆదివారం రాత్రి తోట అప్పారావు బృందం వారితో ప్రదర్శించిన చర్మచిత్ర కళా ప్రదర్శన (తోలు బొమ్మలాట) ఆహూతులను ఆకట్టుకుంది. తోటు బొమ్మలాటలో అధ్యాత్మిక అంశాలైన ప్రాచీన కళలను ప్రదర్శించారు. అధ్యక్షుడు యెగ్గిన నాగబాబు మాట్లాడుతూ ప్రాచీన కళలకు ఆదరణ తగ్గుతున్న ఈ రోజుల్లో తొలు బొమ్మలాటను నేటి తరానికి పరిచయం చేసేందుకు ఏటా ప్రదర్శి స్తున్నట్టు తెలిపారు. ఈసందర్భంగా కళాకారులను సత్కరించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం అన్నసమారాధన ఏర్పా టు చేసినట్లు యెగ్గిన నాగబాబు వెల్లడించారు.

సమగ్ర పంటల బీమా పథకం అమలుచేయాలి

పెంటపాడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర పంటల బీమా పథకం అమలుచేసి రైతుల అభ్యున్నతికి పాటుపడాలని మండల అఖిలపక్ష సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా పెంటపాడు ప్రజాసంఘాల కార్యాలయం వద్ద ఈనెల 26న నిర్వహించనున్న ట్రాక్టర్ల ర్యాలీకి సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. కమ్యూనిస్టు నాయకులు చింతకాయల బాబూరావు మాట్లాడుతూ కిసాన్‌మోర్చా పిలుపు మేరకు ఈనెల 26న పిప్పర నుంచి తాడేపల్లిగూడెం వరకు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. శిరపరపు రంగారావు, చిర్ల పుల్లారెడ్డి, కళింగ లక్ష్మణరావు పాల్గొన్నారు.

వేసవి నీటి కష్టాలు రాకుండా ముందస్తు చర్యలు

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



ఉండిలో వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: వచ్చే వేసవిలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కష్టాలు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు.ఆదివారం ఉండిలో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.32.58 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న ఓహెచ్ఎస్ఆర్ (వాటర్‌ట్యాంక్),పైపులైన్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ కమతం సౌజన్య, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పీవీఎల్ శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో శివారు ప్రాంతాలకు కూడా త్రాగునీరు అందించడమే లక్ష్యంగా అవసరమైన పనులు చేపట్టామని అన్నారు.నాలుగు మండలాల్లోని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించి ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్నా దానిని పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధ చేయాలని సూచించినట్లు తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో పైపులైన్ పొడిగింపు, కొత్త పైపులైన్ నిర్మాణం, వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. దానిలో భాగంగానే ఉండిలో వాటర్‌ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. దీనివల్ల గ్రామంలో తాగునీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. అలాగే పైపులైన్ విస్తరణ పనులు కూడా చేపడుతున్నామని తెలిపారు. అనంతరం సంత మార్కెట్‌లో చెరువు పూడిక పనులను పీవీఎల్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు రణస్తుల కనకదుర్గ, రణస్తుల మహంకాళి, కమతం బెనర్జీ, ఎంపీటీసీ గిరడ రమణ, కరిమెరక చంద్రరావు, యేడిద వెంకటేశ్వరరావు, కరిమెరక శివనాగరాజు, బడుగు బాలాజీ, గాంధీరాజు, గిరడ శ్రీను, బొచ్చా అచ్చారావు, గెద్దా రవి తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత



యోగా ప్రాముఖ్యతను వివరిస్తున్న దాసిరాజు

సాక్షి, భీమవరం: యోగాతో ఒత్తిడి తగ్గి, మానసిక ప్రశాంతత లభిస్తుందని జిల్లా ఇన్‌చార్జ్ డీఆర్‌ఓ దాసిరాజు అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆజాదీకా అమృత్ మహోత్సవ్, మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 'హర్ ఘర్ ధ్యాన్' ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం చినఅమిరం గ్రామంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్, శ్రీ విజ్ఞానవేదిక సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ విశ్వశాంతి వృద్ధాశ్రమంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దాసిరాజు మాట్లాడుతూ దైనందిన జీవితంలో ప్రతి వ్యక్తి ఒత్తిడులకు గురిఅవుతున్నాడని, ఒత్తిడి తొలగి శాంతిమయ ప్రశాంత చిత్తాన్ని యోగా వల్ల పొందుతాడని అన్నారు. యోగా వల్ల ఆరోగ్యవంతమైన శారీరక స్థితి, సుఖ నిద్ర, ఆగ్రహనియంత్రణ లభిస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉచిత యోగా శిక్షణ కేంద్రాలు నిర్వహించాలని ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమాలు జిల్లా కేంద్రమైన భీమవరం పరిసర గ్రామాల్లో నిర్వహించడానికి ప్రారంభించామన్నారు. యోగా గురువు కలిగొట్ల గోపాలశర్మ, చెరుకువాడ రంగసాయిల పర్యవేక్షణలో ఈ కేంద్రాలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి నేతృత్వంలో అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో ఈ ఆరోగ్య ప్రక్రియ నిర్వహిస్తున్నామని, వృద్ధాశ్రమాల్లో ఈ యోగా నిర్వహించడం ద్వారా వారిలో మానసిక స్థితి మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు గొట్టుముక్కల రామరాజు, భూపతిరాజు సత్యనారాయణరాజు, బి.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

రంగనాథరాజు దంపతులకు సత్కారం



పోలేరమ్మ ఆలయ వార్షికోత్సవంలో మాజీ మంత్రి, శ్రీరంగనాథరాజును సత్కరిస్తున్న ప్రముఖులు

ఉండి: మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు దంపతులను ఆదివారం క్షత్రీయ ప్రముఖులు, ప్రజలు ఘనంగా సత్కరించారు. కోట్లాది రూపాయల సొంత నిధులతో స్వగ్రామం యండగండిలో రంగనాథరాజు నిర్మించిన పోలేరమ్మ అమ్మవారి వార్షికోత్సవ జాతర కార్యక్రమం ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోలేరమ్మ అమ్మవారికి రంగనాథరాజు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ పెద్దలు, ప్రముఖులు, ప్రజలు రంగనాథరాజు దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం వేలాది మంది భక్తులకు అన్నసమారాధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు, ప్రజల ఆదరాభిమానాలతో ఆలయ నిర్మాణం చేపట్టామరు.ప్ర ఆలయంతో పాటు కల్యాణ మండపం నిర్మించడంతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. కల్యాణ మండపం స్థానికులతో పాటు సమీప గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గతంలో కూడా గ్రామంలోని శివాలయాన్ని సొంత నిధులతో నిర్మించే అవకాశం లభించడం పూర్వజన్మ సుకృతమన్నారు. కార్యక్రమంలో పలువురు క్షత్రీయ ప్రముఖులు పాల్గొన్నారు.

వైభవంగా మర్లమ్మ జాతర



నందమిల్లిపాడు జాతరలో పాల్గొన్న భక్తులు

ఆకివీడు: మండలంలోని సిద్ధాపురం శివారు నందమిల్లిపాడు గ్రామంలో ఆదివారం మర్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రతీ ఏటా నిర్వహించే జాతర తమ పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారమని గ్రామ పెద్దలు తెలిపారు. మర్లమ్మ అమ్మవారితో పాటు కనకదుర్గమ్మ, పోలేరమ్మ, పోశాలమ్మ, పుంతలో ముసలమ్మ, దేశాలమ్మవారు, పోతురాజు, మండవమ్మ అమ్మవార్లు జాతరలో వస్తుంటారని గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామంలోని వివిధ రహదారుల్లో అమ్మవారి ఊరేగింపు వివిధ శక్తి వేషాలతో కొనసాగింది. అనంతరం భక్తులు అమ్మవార్లకు నైవేథ్యాలు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిన మిల్లి పెంటయ్య, అడ్డాల శ్రీనివాస్, కొండా వెంకన్న, నిమ్మల వెంకటేశ్వరరావు, కొర్ల శివన్నారాయణ, నండూరి శ్రీనివాస్, బోణం వాసు, బలే తాతారావు, పసుపులేటి సూరిబాబు, జానపాముల సత్తికొండ తదితరులు పాల్గొన్నారు.

మేడిది జాన్సన్‌కు సత్కారం



వేంపాడులో మేడిది జాన్సన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కాళ్ల: వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా నియమితులైన మేడిది జాన్సన్‌ను వేంపాడు సెయింట్ పాల్ లూథరన్ చర్చి ఆవరణలో ఘనంగా సన్మానించారు. పి.పీటర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సెయింట్ పాల్స్ లూథరన్ చర్చ్ పాస్టర్ రెవ లాజరస్ మాట్లాడుతూ మేడిది జాన్సన్ అనేక సంవత్సరాల నుంచి రాష్ట్రవ్యాప్తంగా పలు సేవ కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. భీమవరం బార్ కౌన్సిల్ అధ్యక్షుడుఏ యేలేటి న్యూటన్ మాట్లాడుతూ జాన్సన్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్‌లకు ఎలాంటి ఇబ్బంది కలిగిన వారికి చేయూతనందించడంలో ముందుంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెనుమత్స శిరీష విశ్వనాథరాజు, సర్పంచ్ యిర్రింకి పద్మావతి శ్రీనివాస్ , ఉప సర్పంచ్ సుమన్ రాజు, సంఘ పాస్టర్ డి.లాజరస్, సీఆర్‌పి పీటర్, డెలిగేట్ జనతానియేలు పీసీసీ మెంబర్ యిర్మీయా , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చెరుకుమిల్లిలో..

ఆకివీడు: అందరివాడిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగుతోందని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ మేడిద జాన్సన్ అన్నారు. మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలోని సీఎస్ఐ చర్చి ఆవరణలో ఆదివారం జాన్సన్ దంపతుల్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జాన్సన్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా జగన్ పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నందమూరి ప్రకాశం, సీఎస్ఐ చర్చి నిర్మాణ కమిటీ అధ్యక్షుడు ఎరిచర్ల సాంబర్లిన్ తదితరులు పాల్గొన్నారు.

24న చిన్నపిల్లల ఉచిత గుండె వైద్య శిబిరం

సాక్షి, భీమవరం: పిల్లల గుండె వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరాన్ని ఈనెల 24వ తేదీ మెంటేవారి తోటలోని సుందరయ్య భవనంలో నిర్వహిస్తున్నట్లు అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం కన్వీనర్ వి. రాధాకృష్ణ, వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. విజయవాడకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణుడు డాక్టర్ కె.విక్రమ్ అవసరమైన వారికి పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు . 15 ఏళ్లలోపు వయసు ఉన్న చిన్నారులకు మెడికల్ క్యాంపులో పరీక్షలు, చికిత్స కు వైద్య సహాయం అందిస్తారని తెలిపారు. వైద్య శిబిరానికి హాజరయ్యేవారు 62812 25145 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ కె.కల్యాణ్ అన్నారు. ఆదివారం స్థానిక రైతు బజార్ వద్ద శ్రీ విజ్ఞానవేదిక, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి పౌరులడు ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు హక్కును అమ్ముకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని అవగాహన కల్పించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు నందుమూరి రాజేష్, శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి రైతులు వినియోగదారులతో ఓటు హక్కు సద్వినియోగం అవగాహనా ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో రీడర్స్ ఫారమ్స్ అధ్యక్షులు అరస విల్లి సుబ్రహ్మణ్యం, కె.నాగరాజు, పి.సత్యనారాయణ, ఎం.సుబ్బారావు, సీహెచ్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జీఅండ్‌వీ కెనాల్లో వ్యర్థాల తొలగింపు



జీఅండ్‌వీ కెనాల్‌లో వ్యర్థాలతో నిండివున్న దృశ్యం(ఫైల్)



జీఅండ్‌వీ కెనాల్‌లో వ్యర్థాలను తొలగించిన దృశ్యం

సాక్షి, భీమవరం: వ్యర్థ పదార్థాలతో నిండిపోయిన జీఅండ్‌వీ కెనాల్‌ను ఇరిగేషన్ శాఖాధికారులు ఎట్టకేలకు శుభ్రం చేశారు. భీమవరం, నరసాపురం నియోజకవర్గాల్లోని గ్రామాలకు తాగు, సారునీరందిస్తున్న జీఅండ్‌వీ కెనాల్‌లో ఇటీవల ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలతో నిండి దుర్గంధం వెదజల్లడం శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు దృష్టికి వెళ్లింది. కాలువలో వ్యర్థాల వల్ల నీరు కలుషితం కావడంతో వాటినే తాగునీటి అవసరాలకు ఉపయోగిస్తున్న ప్రజలు రోగాల బారిన పడుతున్నారని మోషేనురాజు ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణం వ్యర్థాలను తొలగించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో భీమవరం ప్రాంతంలో జీఅండ్‌వీ కెనాల్‌లోని వ్యర్థాలను అధికారులు తొలగించేలా చర్యలు తీసుకున్నారు. చెత్తను తొలగించిన అధికారులను మోషేనురాజు అభినందించారు.

గుమ్మంపాడులో వైద్యశిబిరం



అత్తిలి మండలం గుమ్మంపాడులో వైద్యశిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అత్తిలి: లయన్స్‌క్లబ్ ఆఫ్ అత్తిలి ఆధ్వర్యంలో గుమ్మంపాడులో ఆదివారం ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని లయన్స్ క్లబ్ మొదటి జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో 121 మందికి నేత్ర పరీక్షలు చేయగా వారిలో 60మందికి కళ్లజోళ్లు అవసరం కాగా, ఐఓఎల్ ఆపరేషన్లకు 34 మందిని గుర్తించారు. దంత వైద్య శిబిరానికి 69 మంది హాజరు కాగా, నలుగురికి పాడైన దంతాలను తొలగించారు. 73 మందికి సుగర్ పరీక్షలు చేశారు. వేమన సోమేశ్వరరావు, యు సంగమేశ్వరరావు ఆర్థిక సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు యూవీఎస్ భాస్కరరావు, నిమ్మల సూరిబాబు, శింగులూరి శేఖర్, కె సత్యనారాయణ, యాతం రాంబాబు, సర్పంచ్ వేగేశ్న ధనసత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కారుమూరిని కలిసిన జేసీఎస్ మండల కన్వీనర్లు



మంత్రి కారుమూరిని కలిసిన జేసీఎస్ మండల కన్వీనర్లు

తణుకు అర్బన్: జేసీఎస్ మండల కన్వీనర్లు పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా ఉంటూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు అన్నారు. నూతనంగా నియమించబడిన జేసీఎస్ మండల కన్వీనర్లు మంత్రి కారుమూరిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తణుకు మునిసిపాలిటీ పరిధి జేసీఎస్ పట్టణ కన్వీనర్‌గా యిండుగపల్లి బలరామకృష్ణ, తణుకు మండల కన్వీనర్‌గా కరిబండి రాజేష్, అత్తిలి మండల కన్వీనర్‌గా పెన్మెత్స రామరాజు, ఇరగవరం మండల కన్వీనర్‌గా మేడపాటి దినేష్‌రెడ్డి నియమితులైనట్లు చెప్పారు. వీరంతా నేరుగా పార్టీ రాష్ట్ర ముఖ్య నేతలతో అనుసంధానంగా పనిచేస్తారని చెప్పారు. సంబంధిత శిక్షణ తీసుకుని గృహసారధులకు వీరు శిక్షణ ఇస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణిప్రసాద్, వైఎస్సార్‌సీపీ ఇరగవరం మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మంత్రి కారుమూరిని కలిసిన రేషన్ డీలర్లు

తణుకు అర్బన్: రేషన్ డీలర్లకు ప్రభుత్వం అండగానే ఉంటుందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు అన్నారు. తణుకులో నూతనంగా నియామకమైన రేషన్ డీలర్ల సంఘ నాయకులు మంత్రి కారుమూరిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా డీలర్లు పనిచేయాలని సూచించారు.

లయన్స్ సేవలు అభినందనీయం



లయన్స్‌క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

తాడేపల్లిగూడెం (టీఓసీ): లయన్స్‌క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం వారి చేస్తున్న సేవలు అభినందనీయమని పట్టణ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగడాల సూర్యనారాయణ కొనియాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం ఆధ్వర్యంలో కడకట్ల జనతా ఆసుపత్రి వద్ద ఆదివారం ఉదయం రాజ రాజేశ్వరీ నిడదవోలు కంటి ఆసుపత్రి వారితో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సూర్యనారాయణ మాట్లాడుతూ 1964 నుంచి క్లబ్ అందిస్తున్న సేవలను అభినందించారు. వైద్యులు 87 మందికి కంటి పరీక్షలు చేశారు. 21 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేసేందుకు నిర్ణయించారు. 9 మందికి అవసరమైన కంటి శస్త్ర చికిత్సలు నిమిత్తం నిడదవోలు తీసుకువెళ్లారు. క్లబ్ అధ్యక్షుడు సన్నిధి సూర్యనారాయణ మూర్తి, సెక్రటరీ వి.రామ్మోహన్‌రావు, కోశాధికారి చిన్నం జగదీష్, మెంబర్షిప్ చైర్మన్ ఎల్ఎస్‌వీ నాగేశ్వరరావు, పచ్చా వెంకటేశ్వరరావు, మదన్‌మోహన్ అగార్వల్, యర్రా ఆంజనేయులు తదితరులు పర్యవేక్షించారు.

నేడు దుంపగడపలో గడపగడపకు మన ప్రభుత్వం

ఆకివీడు: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవరం దుంపగడప గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీకర్ ఆదివారం విలేకరులకు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తారని పేర్కొన్నారు. మండలంలోని అధికారులు, దుంపగడపలోని సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సంబంధిత సమాచారంతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

ధర్మభిక్షం సేవలు ఎనలేనివి



దర్మభిక్షం చిత్ర పటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: మాజీ పార్లమెంట్ సభ్యుడు, అఖిల భారత గీత, పనివాళ్ల సంఘం మాజీ అధ్యక్షుడు బొమ్మగాని ధర్మ బిక్షం శతజయంతి ఉత్సవాలు భీమవరంలో నిర్వహించారు. జిల్లా గీత పనివారి సంఘ కన్వీనర్ కడలి మృత్యుంజయుడు మాట్లాడుతూ ధర్మభిక్షం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నీ కాల్మొక్త బాంచన్ దొర అనే నానుడి కి వ్యతిరేకంగా పోరాడారన్నారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ పోరాట యోధుడిగా అనేక పోరాటాలు చేసిన గొప్ప పోరాటయోధుడని కీర్తించారు. అఖిలభారత గీత పనివాళ్ల సంఘ అధ్యక్షుడిగా కల్లుగీత కార్మికుల హక్కుల సాధన కోసం ఆయన కృషి మరువలేనిదన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చెల్లబోయిన రంగారావు, కిలారి మల్లేశ్వరరావు, ఆకుల రాము తదితరులు పాల్గొన్నారు.

సూర్య భగవానునికి ప్రత్యేక పూజలు



సూర్య భగవానునికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): మెంటేవారితోటలో వేంచేసియున్న శ్రీ విజయకనకదుర్గ శ్రీచక్ర సహిత బాలా త్రిపుర సందరీ దేవి ఆలయంలో మాఘ మాసం పురస్కరించుకుని ఆదివారం సూర్య భగవానునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి పాలు పొంగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి దాతలు సహకరించాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): దేవాలయాల అభివృద్ధికి దాతల సహకారం ముఖ్యమని పేరిచర్ల పౌండేషన్ చైర్మన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు అన్నారు. పడాలలోని అయ్యప్ప స్వామి ఆలయానికి దాతలు యర్రా సూర్య తేజ్, ఆలేఖ్య దంపతులు రూ.10,116, అదే విధంగా ముత్యాలమ్మ తల్లికి వెండి చీర నిమిత్తం రూ.11,000 ఆదివారం అందజేశారు. దాత చెన్నారెడ్డి సతీష్, అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు నిమ్మల వెంకట స్వామి, ఉపాధ్యక్షుడు సూరపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి, అన్నదానానికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా దాతలను సత్కరించారు. కోశాధికారి దేవరాజ్ రెడ్డి పాల్గొన్నారు.

వాకర్స్ సభ్యులకు సత్కారం

తాడేపల్లిగూడెం (టీఓసీ): వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా 201 కేబినెట్ ప్రమాణ స్వీకారోత్సవం ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఎస్పీ రవీంద్ర ముఖ్య అతిథిగా ఆదివారం నిడదవోలు లయన్స్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేవీ కృష్ణారావును జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్‌గా, అధ్యక్షుడు కేవీ చలంను జిల్లా సర్వీస్ డైరక్టర్‌గా, కార్యదర్శి పి.కుమారస్వామిని జిల్లా సర్వీస్ సెక్రటరీగా, వాకర్స్ ఇంటర్నేషనల్ చైర్‌పర్సన్ ప్రవా శ్రీనివాస్‌కు జిల్లా డిప్యూటీ గవర్నర్‌గా, మరో జిల్లా డిప్యూటీ గవర్నర్‌గా వనచర్ల నాగేంద్ర ప్రసాద్‌ను ఎంపిక చేశారు. జిల్లా బాధ్యతలు తీసుకున్న పట్టణ ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్‌ను పలువురు అభినందించారు.